నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

7 ఆగస్టు 2024

పేజీలు 8





# ఎడ్యుకేషన్ ఎట్ యువర్ డోర్ స్టెప్

## ఎడ్యుకేషన్ ఫర్ ఆల్

**ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో మీరు రెగ్యులర్ విధానంలో డిగ్రీ, పీజీ కోర్సులు చేయలేక పోతున్నారా? ఉన్న దగ్గరే ఉండి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్యా కోర్సులు ఓ సువర్ణావకాశం. ప్రస్తుతం యూజీ, పీజీ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**

డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

- ప్రపంచంలో మొట్టమొదట దూరవిద్యా విధానాన్ని 18వ శతాబ్దంలో యూరప్‌లో ప్రవేశపెట్టారు. భారత్‌లో 1970లో ఓపెన్ యూనివర్సిటీ పై సెమినార్‌ను నిర్వహించారు. ఆ తర్వాత 1974లో భారత ప్రభుత్వం ఎనిమిది సభ్యులతో ఒక కమిటీని నియమించింది. జేఎన్‌యూ వీసీ జి.పార్థసారథి ఈ కమిటీకి సారథ్యం వహించారు. ఈ కమిటీ ఓపెన్ యూనివర్సిటీని ప్రారంభించాలని ప్రభుత్వానికి నివేదించింది. మన రాష్ట్రంలో 1982, ఆగస్టు 26న ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీని ప్రారంభించారు. తదనంతరం 1991, డిసెంబర్ 7న ఏపీఓయూ పేరును డా.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీగా మార్పు చేశారు.
- 1983 నుంచి 22 స్టడీ సెంటర్స్‌తో రాష్ట్రంలో ఏపీఓయూ విద్యను అందించడం ప్రారంభించింది. మొదట 6,321 మంది విద్యార్థులు దీనిలో చేరారు. Education at Your Doorstep" అనే ట్యాగ్‌తో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ప్రారంభించారు.

**నోట్:** ఈ ఏడాది నుంచి కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రవేశాలను చేపట్టనుంది.

**ఆఫర్ చేస్తున్న కోర్సులు:**

**యూజీ కోర్సులు**

- బీఏ, బీకాం, బీఎస్సీ (చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌లో)

**పీజీ కోర్సులు**

- ఎంఏ (జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, ఇంగ్లిష్, తెలుగు, హిందీ, ఉర్దూ), ఎంకాం, ఎమ్మెస్సీ (మ్యాథ్స్/ అప్లయిడ్ మ్యాథమెటిక్స్), ఎమ్మెస్సీ (బోటని, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఫిజిక్స్, జువాలజీ), ఎంఎల్ఐఎస్సీ, బీఎల్ఐఎస్సీ






మిగతా 3వ పేజీలో..